తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

శుక్రవారం
21 నవంబర్ 2025

పేజీలు : 10

Follow :



# పల్లెల్లో చలి పంజా



**నారాయణపేట జిల్లా బ్యూరో నంగునూరు, నవంబర్ 20 (జనం సాక్షి)**
ఈ ఏడాది చలికాలం హఠాత్తుగా ఒకేసారి తీవ్రంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో పలు జాగ్రత్తలు తీసుకోకుంటే పలు వ్యాధుల బారిన పడే అవకాశముంది. చలికాలం మొదలైంది. రాత్రి, ఉదయం వేళల్లో చల్లగాలులు వీస్తున్నాయి. చిన్న పిల్లలకు కష్టంగా మారుతుంది. పెద్దలు కొంతవరకు చలిని తట్టుకోగలిగినా, పిల్లల శరీరం చాలా సున్నితంగా ఉండటంతో



తక్షణమే ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువ. సాధారణ జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలు ఈ కాలంలో ఎక్కువగా కనిపిస్తాయి. ముఖ్యంగా ఐదేళ్ల లోపు పిల్లలకు చలి ప్రభావం మరింతగా ఉంటుంది. అందుకే ఈ సమయంలో తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా అవసరం. చర్మ సంరక్షణ కూడా చలికాలంలో చాలా ముఖ్యం. చిన్నారుల చర్మం పెద్దల చర్మంతో పోలిస్తే మరింత సున్నితంగా ఉంటుంది. చలివల్ల అది త్వరగా డ్రై అవుతుంది. రోజూ మాయిశ్చరైజర్ రాస్తే చర్మం పొడిబారకుండా, చిగుళ్లు, పగుళ్లు రాకుండా ఉంటుంది. బయటకు వెళ్లే సమయంలో సన్‌స్క్రీన్, లిప్‌బామ్ వాడటం మంచిది. పిల్లల ఆరోగ్యానికి నిద్ర చాలా కీలకం.. మిగతా3లో

- వృద్ధులు చిన్నపిల్లలు జాగ్రత్తా
- రోజురోజుకూ మరింత కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు
- పిల్లలు, వృద్ధులు, గర్భిణులు జాగ్రత్తగా ఉండాలి
- పిల్లలు, వృద్ధులు, గర్భిణుల్లో శ్వాసకోశ, ఆస్తమా, జలుబు, వైరల్ ఫీవర్, వంటి వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయి
- చలి ఎక్కువగా ఉన్నప్పుడు పిల్లలు వృద్ధులు బయటకు రాకపోవడమే మంచిది
- దుప్పట్లు, చలికోట్లు వంటివి ధరించాలని, చిన్నపిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి



# వ్యవస్థీకృత నేరాలపై దృష్టి సారించాలి

తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి
పేడింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచన
పోలీసు ఉన్నతాధికారులు, కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నేర దృశ్య సమీక్షా సమావేశం

**వనపర్తి బ్యూరో నవంబర్ 20 జనంసాక్షి**
వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిజిపి పోలీసు అధికారులకు సూచించారు. గురువారం డిజిపి కార్యాలయం నుండి పోలీసు ఉన్నతాధికారులు, పోలీసుకమిషనర్లు, జిల్లా ఎస్పీలతో దృశ్య సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వనపర్తి జిల్లాలో కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను డిజిపికి జిల్లా ఎస్పీ,రావుల గిరిధర్ వివరించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసుశాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళ్లడం ద్వారా తెలంగాణ మిగతా 7లో..

# బాలల హక్కులను కాపాడాలి

చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ ఉప్పలయ్య




**మెదక్ జిల్లాబ్యూరో, నవంబర్ 20 (జనం సాక్షి) :**
మహిళా శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా, ప్లాన్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ బాలికల పాఠశాలలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్నీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ ఉప్పలయ్య మాట్లాడుతూ బాలలందరు తమకు ప్రసాదించిన హక్కులైన జీవన హక్కు, రక్షణ పొందే హక్కు, భాగస్వామ్యపు హక్కు, పాల్గొనే హక్కులను సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. పిల్లలందరికీ కార్మికత్వం, బాల్య వివాహాలు, వేధింపులు అక్రమ రవాణా వంటి వాటి నుండి రక్షణ పొందే హక్కు ఉంది అని ప్రమాదకరమైన పనులు చేయమని ఎవరు చేయమని బలవంతం చేయకూడదు అని ఏవయినా హాని చేసేందుకు ప్రయత్నిస్తే. వెంటనే నమ్మకమైన పెద్దలకు చెప్పాలి అని తెలిపారు. పిల్లలందరికీ సురక్షితంగా జీవించే హక్కు ఉన్నాదని ప్రతి ఒక్క బాలలు ప్రపంచానికి మిగతా 7లో..

# యాసిడ్ ట్యాంకర్‌ను ఢీ కొట్టిన ప్రైవేట్ బస్సు

తప్పిన పెను ప్రమాదం




**జడ్చర్ల, నవంబర్ 20 (జనంసాక్షి):**
ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ట్యాంకర్‌ను ఢీ కొట్టిన సంఘటన జడ్చర్ల మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని మాచారం వద్ద 44వ జాతీయ రహదారిపై మంగళ వారం తెల్లవారు జామున ఈ ఘటన జరిగిం ది. అదృష్టవశాత్తు ప్రమాదంలో ఎవరు గాయ పడలేదు. జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్ వివరాల మేరకు జగన్ ట్రావెల్స్ బస్సు చిత్తూరు నుంచి మిగతా 7లో..

# పోలీసులకు ఇంటి వద్దకే గ్యాస్ సిలిండర్

పంపిణీ ఆటోను ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి టౌన్ నవంబర్ 20 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా పోలీసులకు ఇంటి వద్దకే గ్యాస్ సిలిండర్ పంపిణీ సౌకర్యం. కల్పించేందుకు గ్యాస్ సిలిండర్ పంపిణీ ఆటో ను గురువారం ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా మాట్లాడు తూ జిల్లా ప్రజల రక్షణలో నిమగ్నమయ్యే సిబ్బంది వెల్ఫేర్ మా బాధ్యత అని, సిబ్బంది సౌకర్యార్థం గ్యాస్ సిలిండర్‌ను ఆటో ద్వారా ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఎస్పీ అన్నారు. సిలిండర్ అవసరమున్న సిబ్బంది ఆన్‌లైన్ ద్వారా గాని, గ్యాస్ బుకింగ్ నెంబర్ కు మిస్ కాల్ ద్వారా గాని గ్యాస్ బుక్ చేసుకోవచ్చని అన్నారు. బుకింగ్ చేసిన తర్వాత, రెండు రోజుల కాల వ్యవధిలో పోలీసు విభాగంచే ప్రత్యేకంగా ఏర్పాటు



చేసిన గ్రీన్ ఆటో (ఎలెక్ట్రిక్) ద్వారా గ్యాస్ సిలిండర్‌ను గృహద్వారం వద్దకు తీసుకురావడం జరుగుతుంది అన్నారు. ఈ ప్రత్యేక సౌకర్యం సిబ్బందికి సులభమైన, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సిహెచ్ రఘునందన్ రావ్, ఎ.ఆర్ డీఎస్పీ నరేందర్, డిఎస్పీ లు సత్యయ్య గౌడ్, ప్రభాకర్, సైదా నాయక్, ఆర్.ఐ.లు రామా రావ్, రాజశేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేయండి

## విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే మాణిక్ రావు సమీక్ష

**జహీరాబాద్ టౌన్, నవంబర్ 20 (జనం సాక్షి)**
విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ శాఖ డివిజన్ అధికారులతో ఎమ్మెల్యే మాణిక్ రావ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న కరెంట్ వైర్లు ,స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ ల యొక్క మరమ్మతులను వెంటనే చేపట్టి, అలాగే అవసరమైన గ్రామాల్లో నూతన స్థంభాలు ,లో ఓల్టేజిలుగా ఉన్న గ్రామాలు తండాలో అదనంగా సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాట్లు చేసి రైతులుకు,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పాక్స్ చైర్మన్ మచ్చేందర్,చిన్న రెడ్డి, రాథోడ్ భీమ్ రావు నాయక్, తదితర నాయకులు విద్యుత్ అధికారులు డిఈ లక్ష్మీ నారాయణ, ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# మానవజాతి మనుగడకు నీరే ప్రధానం

## నీటి సంరక్షణ కు పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో 10 గ్రామాలు ఎంపిక
## అదనపు కలెక్టర్ చంద్రశేఖర్




**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 20(జనం సాక్షి)**
మానవజాతి మనుగడకు నీరే ప్రధాన కారణమని, ఎక్కడైతే నీరు పుష్కలంగా లభిస్తుందో ఆ ప్రాంతాలు అభివృద్ధి పరంగా ముందు వరుసలో ఉన్నాయని సంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ (స్థానిక సంస్థలు) అన్నారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ లో నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగంగా వాటర్ హెడ్ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో జిల్లాలో ఎంపిక చేసిన పది గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవో, ఎంపీడీవోలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ప్రారంభ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవజాతి మనుగడకు నీరే ప్రధాన కారణం అన్నారు ఎక్కడైతే నీరు పుష్కలంగా లభిస్తుందో ఆ ప్రాంతాలు అభివృద్ధి పరంగా ముందు వరుసలో ఉన్నాయన్నారు. తాగునీరు,సాగునీరు ప్రస్తుతం మన ప్రాంతంలో పుష్కలంగా లభిస్తున్నప్పటికీ నీటి వృధా కారణంగా నీటిని పొదుపుగా వాడుకోకపోవడం కారణంగా తగినంత నీటిని నిలువ చేయకపోవడం కారణంగా భూగర్భ జలాల అత్యధికంగా వినియోగించడం తదితర కాలంలో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడి సమస్య ఉందని సమస్యలు తలెత్తకుండా ఉండడం కోసం ప్రభుత్వం నీటి నిలువ ప్రాధాన్యతను ప్రజలకు వివరించడం కోసం వాటర్షెడ్ ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టి అవగాహన కల్పిస్తుంది అన్నారు. పతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం వృధా నీటిని ఇంకుడు గుంతల్లోకి మళ్లించడం గ్రామంలోని మురుగు కాలువల నీటిని పెద్దపెద్ద ఇంకుడు గుంతలుఏర్పాటు చేసి భూమిలోకి ఇంకెలా చేయడం వల్ల భూగర్భ జలాలు పెంపొందించవచ్చున్నారు. విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో మల్కాపూర్, గుంతపల్లి, హరిదాస్పూర్, బాచుపల్లి, మన్సాన్పల్లి, గొల్లపల్లి, మారేపల్లి, కొండాపూర్, మహమదాపూర్ ఇతర 10 గ్రామాలను జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి నీటి సంరక్షణకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ బాలరాజు, భూగర్భ జల అధికారి డా. జి. మోహన డిప్యూటీ డైరెక్టర్, డి పి ఓ సాయి బాబా, వాటర్ ఎయిడ్ అల్విన్ మనీష్ షా, వాటర్ ఐడ్ జిల్లా ఇంచార్జ్ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు ఏపీవోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధురాలికి అధికారుల అండ

- వృద్ధ మహిళ ఆశ్రమానికి తరలింపు
- జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి

**సంగారెడ్డి, నవంబర్ 20 (జనం సాక్షి)**
సంగారెడ్డి పట్టణం లోని 23వ వార్డులో నివాసం లేక ఒంటరిగా జీవిస్తున్న అనాధ వృద్ధ మహిళ పరిస్థితిని స్థానికులు జిల్లా అధికారులు దృష్టికి తీసుకొని రావడంతో, అధికారులు వెంటనే స్పందించి వృద్ధ మహిళలకు ఆశ్రయం కల్పించారు. చలి తీవ్రత పెరుగుతున్న పరిస్థితుల్లో ఆమె ఆరోగ్యం ప్రమాదంలో పడకముందే చర్యలు తీసుకోవడం ప్రత్యేకంగా కొనియాడదగిన అంశం. సంగారెడ్డి పట్టణంలోని 23వ వార్డులో వృద్ధ మహిళ పరిస్థితిని గమనించిన 23వ వార్డు మాజీ కౌన్సిలర్ కూన సంతోష్, టీ వై ఎస్ ఎస్ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ కూన వేణు ఈ విషయాన్ని మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖకు తెలియజేశారు. సమాచారం అందుకున్న జిల్లా సంక్షేమ అధికారి లలితకుమారి, తక్షణ చర్యలకు ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్‌ను ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు సతీష్ సంఘటన స్థలానికి చేరుకుని ఆమె వివరాలు సేకరించిన తర్వాత, అమీన్‌పూర్‌లోని మహిమ మినిస్ట్రీస్ నిర్వహిస్తున్న వృద్ధుల అనాధ ఆశ్రమానికి వృద్ధ మహిళను తరలించారు. అక్కడ మహిళకు అవసరమైన వైద్యం, భోజనం, సంరక్షణ అందుతున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కూన సంతోష్, టీ వై ఎస్ ఎస్ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ కూన వేణు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు రోడ్లపై ధాన్యం ఆరబెట్టకూడదు ఎస్పీ డి. జానకి

**మహబూబ్‌నగర్ నవంబర్ 20(జనం సాక్షి):**

మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి రైతులకు కీలక సూచనలు జారీ చేశారు. రోడ్లపై ధాన్యం మారపోసి ఆరబెట్టడం వల్ల వాహనదారులకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా, ధాన్యంపై నల్లని కవర్లు కప్పడం వాటిపై రాళ్ళని పెట్టడం వల్ల రాత్రి వేళల్లో వాహనదారులు ముందున్న అడ్డంకి గుర్తించలేక, భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎస్పీ మాట్లాడుతూ "జిల్లాలో అనేక రహదారులు వ్యవసాయ క్షేత్రాలకు ఆనుకుని ఉండటం వల్ల కొందరు రైతులు రోడ్లపైనే ధాన్యం ఆరబెడుతున్నారు. ఇది రోడ్డు ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు తెస్తోంది. దయచేసి రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా గ్రామాల్లో ఉన్న ఆరబెట్టే యార్డులు, ఖాళీ ప్రదేశాలు వినియోగించాలి. ప్రజల భద్రత అందరి బాధ్యత" అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలీసు శాఖ గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతులకు సూచనలు అందజేస్తోంది. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం ద్వారా జరిగే ప్రమాదాల బాధ్యత రైతులపైనే నమోదవుతుందని కూడా ఎస్పీ తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల తగ్గింపుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రజలకు, రైతులకు విజ్ఞప్తి చేస్తోంది.

# అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం

**చిన్న శంకరం పేట నవంబర్ 20 (జనం సాక్షి)**
మండలంలోని ఎంపిపిఎస్ గజగట్లపల్లి నందు హెచ్ఎం గాలయ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా మా పాఠశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించాము. ఈ అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల హక్కులైన విద్యను ఖచ్చితంగా పొందడం, సమాజంలో గౌరవంగా జీవించడం, రక్షణపొందడం, ఆత్మవిశ్వాసం, ఆనందం, ఐకమత్యంతో జీవించి భారత దేశాను అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ధృఢ సంకల్పంతో కృషిచేయాలని విద్యార్థులకు వివరించారు. సహోపాధ్యాయులు రమేష్, కవిత పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత రూరల్ ఎస్సై రాముడు



**నారాయణపేట నవంబర్ 20(జనం సాక్షి):**
నారాయణపేట మండలంరూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం తెల్లవారు జామున 6:00 గంటల ప్రాంతంలో కోటకొండ శివారులో అక్రమంగా ఇసుక న రవాణా చేస్తున్న ట్రాక్టర్ గుర్తించి పోలీసులు పట్టుకు న్నారు. కావలి నరేష్ అలి యాస్ ఆంజనేయులు కోయిలకొండ మండలానికి చెందిన వ్యక్తి, కోయిలకొండ నుండి కోటకొండకు అక్రమం గా ఇసుక తరలిస్తుండగా రూరల్ పోలీసులు ఆపి విచారణ జరిపి, వాహనంతో సహ పోలీస్ స్టేషన్‌కు తరలించి కావలి నరేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాముడు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సైబర్ క్రైమ్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి



**తూప్రాన్ నవంబర్ 20 (జనం సాక్షి)**
సైబర్ క్రైమ్ నేరాలపట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని తూప్రాన్ డిసిసిబి బ్యాంక్ మేనేజర్ ప్రసాద్ గౌడ్ తెలిపారు. 72వ జాతీయ సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా, డిసిసిబి తూప్రాన్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో గుండ్రెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాంక్ అందించే సేవలు, సైబర్ క్రైమ్ పై బ్యాంక్ మేనేజర్ ప్రసాద్ గౌడ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు బ్యాంకింగ్, సైబర్ సెక్యూరిటీ పై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు బ్యాంక్ మేనేజర్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యా యుల సమక్షంలో అందించారు. ఈ సమావేశంలో బ్యాంక్ మేనేజర్ ప్రసాద్ గౌడ్, ప్రిన్సిపల్ హనుమంత్ రెడ్డి, ఉపాధ్యాయులు సంతోష్, మల్లిక ఉపాధ్యాయులు, బ్యాంక్ సిబ్బంది నరేందర్, రజని పాల్గొన్నారు.



# మధుర స్మృతుల బాల్యం మరపులేనిది





**జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు**

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 20 (జనం సాక్షి)** ప్రతి ఒక్కరి జీవితంలో బాల్య దశ మరపురాని మధురస్మృతులతో సంతోషాన్ని కలిగిస్తుందని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా,శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ,బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో వారం పాటు నిర్వహించిన బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు వేడుకలు గురువారం గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ చదువుకోవడం బాలల హక్కు అని,బడి మానేసిన పిల్లలందరినీ పాఠశాలలో చదువుకునేలా విద్యార్థులు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రపంచంలో నేడు చాలా చోట్ల కొంతమంది చిన్న పిల్లలు రకరకాల వేధింపులకు గురవుతున్నారని,బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న మొదట తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయా లని సూచించారు. చిన్నపిల్లల నుంచి మనం నేర్చుకోవాల్సింది చాలా ఉందని,ఎలాంటి కల్మషం లేకుండా నిస్వార్థంగా జీవించే వాళ్ళు ఎప్పటికీ సంతోషంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.వివిధ ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు,కళా ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద,జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత,డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి,జిల్లా ప్రొబిషన్ అధికారి పరుశురాం,జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ సహదేవుడు, సభ్యురాలు శైలజ,జువైనల్ జస్టిస్ బోర్డ్ సభ్యురాలు గ్రేసీ, డిసిపిఓ నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

## మోసం చేయడమే కాంగ్రెస్ నైజం

**- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ**

**నారాయణపేట నవంబర్ 20(జనం సాక్షి):** ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజం అని,తాజాగా బిసిలకు విద్యా,ఉద్యోగాలు,రాజకీయ రిజర్వేషన్లు 42 శాతం కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు యూ టర్న్ తీసు కుని కాంగ్రెస్ ప్రభుత్వం బిసి లను బలికా బకరా చేసిందనీ నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో విమర్శిం చారు. ప్రజలు కాంగ్రెస్ కుటిల రాజకీయాలను తిప్పికొట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు.

## రిజర్వేషన్లు అమలు చేశాకే ఎన్నికలు నిర్వహించాలి

**- జడ్చర్ల బీసీ నాయకుల డిమాండ్ - కొవ్వొత్తులతో నిరసన**



**జడ్చర్ల, నవంబర్ 20 (జనంసాక్షి):** బీసీలకు చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జడ్చర్ల బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జడ్చర్ల సిగ్నల్ గడ్డ ధర్నా చౌక్ వద్ద బీసీ జేఏసీ, బీసీ జాగృతి సేన, బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్య ంలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్, బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లా డుతూ పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి వార్డు మెంబర్ నుంచి పార్లమెంటు వరకు బీసీలకు రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. బిసి నాయకులు నడిమింటి శ్రీనివాస్, ప్రనిల్ చందర్, శ్రీకాంత్, తెలుగు సత్తయ్య, కృష్ణయ్య, రేణుకమ్మ, ఉమా శంకర్ గౌడ్, వెంకటేష్, జహంగీర్, విజయ్ కుమార్, శివరాములు, చెన్నయ్య, రాములు,, విజయ్ పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు 'జంగిటి బిక్షపతి' ఆర్థికసాయం



**చేర్యాల (జనంసాక్షి)**

**నవంబర్ 20 :** చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన శెట్టే భాస్కర్ కుటుంబ సభ్యులు కొద్ది రోజులు క్రితం గ్యాస్ సిలిండర్ ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మండల బి.ఆర్.ఎస్ నాయకులు జంగిటి బిక్షపతి గురువారం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి, రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ.. మా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సేవా స్ఫూర్తితో తన వంతుగా ఆర్థిక సాయం చేశానని తెలిపారు. మా గ్రామానికి చెందిన శెట్టే భాస్కర్ కుటుంబ సభ్యులు ప్రమాదానికి గురవడం బాధాకరమైన విషయమని, వారు త్వరగా కోలుకోవాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్టు బిక్షపతి తెలిపారు. నాయకులు మల్లమారి నవీన్, గోనెపల్లి మహేష్, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు ముచ్చాల వంశీ పాల్గొన్నారు.

## నూతన దుప్పట్ల పంపిణీ జరిగిందా.? లేదా..?

## విద్యార్థులను ఆరా తీసిన జిల్లా కలెక్టర్



**మెదక్, నవంబర్ 20 (జనం సాక్షి):**

మెదక్ జిల్లా కేంద్రంలోని సమీకృత సంక్షేమ బాలుర వసతి గృహా సముదాయన్ని జిల్లా కలెక్టర్ ఈరోజు అర్ధరాత్రి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సదుపాయాలు, భోజన ఆరోగ్య పరిరక్షణ అంశాలను పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులతో కలసి కలెక్టర్ మాట్లాడి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భోజనం తయారి, ఆహార నాణ్యత, వసతి గృహ పరిసరాల పరిశుభ్రత, దినచర్య నిర్వహణపై ఆయా సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. చదువులో మరింత పురోగతి సాధించేందుకు విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల రక్షణ, ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో కీలక సూచనలు చేశారు. వసతి గృహ సిబ్బంది నిర్లక్ష్యానికి తావుండదని, సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని విద్యార్థులకు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ విద్యాశాఖ నిబంధనల అమలును కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు.

## ఆర్టీసీ సిబ్బందికి మాయ మాటలు

**- రూ. 60 లక్షలు వంట మాస్టర్ పరార్**

**గద్వాల టౌన్ నవంబర్ 20 జనంసాక్షి :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు ఉన్న హెూటల్లో వంట మాస్టర్ గా పనిచేస్తున్న చంద్ర ఆర్టీసీ సిబ్బంది దగ్గర 60 లక్షల రూపాయలు తీసుకుని పరార య్యాడు. తక్కువ ధరకు నిత్యవసర వస్తువులు ఆయిల్,బెల్లం విక్రయిస్తూ ఆర్టీసీ సిబ్బందికీ మాయ మాటలు చెప్పి బురిడీ కొట్టించాడు. బాధితుల కథనం ప్రకారం గత కొన్ని రోజుల నుండి లీటర్ ఆయిల్ 70 రూపాయలు, కేజీ బెల్లం 35 రూపాయలకు విక్రయించి నమ్మించాడు. తక్కువ ధరకు వస్తాయన్న ఆశతో పెద్ద మొత్తంలో కొనుగోలు చేసేందుకు అతడితో ఒప్పందం కుదుర్చుకున్నారు.అడ్వాన్స్ పేరుతో 60 లక్షల రూపాయలు వసూలు చేసుకొని పరార్ అయిపోయాడు. బాధితులు మోసపోయామని లబోదిబోమంటూ పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు.



## పాఠశాలలు పరిశుభ్రంగా ఉండాలి

**రాష్ట్ర పరిశీలకులు మీరజ్ ఉల్లా ఖాన్**



**వనపర్తి బ్యూరో నవంబర్ 20 జనంసాక్షి**

స్పెషల్ క్యాంపెయిన్ 5.0కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని



అన్ని పాఠశాలలో పారిశుద్ధ్యం,వృధా సామాగ్రి, పరిసరాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం, వంటి అంశాలను పరిశీలించడానికి, రాష్ట్ర విద్యాశాఖ తరపున రాష్ట్ర పరిశీలకులుగా మహబూ బ్నగర్ జిల్లా డైట్ ప్రిన్సిపాల్ మీరజ్ ఉల్లా ఖాన్ విచ్చేసి, జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజంపేట, వనపర్తి లోని ఉర్దూ మీడియం, ఉన్నత పాఠశాల వనపర్తి లోని బాలికల, ఉన్నత పాఠశాలలను సందర్శించి అక్కడ పరిసరాలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు .విద్యాశాఖ చేపట్టిన కార్యక్రమంలో పాఠశాలలను పరిశు భ్రంగా ఉంచుకొని విద్యార్థులు పర్యావరణం పట్ల మంచి స్పృహ కలిగి ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ బి ప్రతాపరెడ్డి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మామిడి తోటలపై రైతులకు అవగాహన సదస్సు కల్పించిన శాస్త్రవేత్త సురేష్

**వీపనగండ్ల, నవంబర్ 21 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రలో మామిడి సాగులో రైతులు యాజమాన్యం పద్ధతులు తప్పనిసరిగా పాటించాలని శాస్త్రవేత్త సురేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో రైతు వేదిక మామిడి రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదస్సులో నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త సురేష్ మాట్లాడుతూ ఎక్కువ రోజులు వర్షాలు పడటం వల్ల మామిడి తోటలు చిగుర్లు వస్తున్నాయని తెలిపారు.తోటల్లో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. చిగుర్లు వచ్చిన కొమ్మలను మూడు ఇంచుల వరకు కట్ చేస్తే త్వరగా పూతలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇగుర్లు మగ్గి పూతలు వచ్చేందుకు తోటలకు పిచికారి చేసే మందుల గురించి వివరించారు. మామిడిలో అంతర్ పంటగా ఉలువలు సాగు చేసుకోవచ్చ న్నారు. కాయ నాణ్యత పెంచేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సబ్సిడీ కవర్ల గురించి హార్టికల్చర్ మండల అధికారి కృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మామిడి రైతులు అధికారులు పాల్గొన్నారు.





## మీసేవ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**- తాహసిల్దార్ బి.అశోక్**

**కొండాపూర్ నవంబర్ 20 (జనం సాక్షి) :** మండల పరిధిలోని మల్కాపూర్ మీసేవ కేంద్రం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించేందుకు గురువారం మండల తహసిల్దార్ బి. అశోక్ ఆకస్మిక తనిఖీ చేశారు మీసేవ కేంద్రంలో నిర్వహణ, సాంకేతిక వసతులు సిబ్బంది పనితీరు సేవల వేగం వంటి అంశాలను తనిఖీ చేశారు. మీసేవ ఆపరేటర్ కు ప్రభుత్వం నిర్ణయించిన ప్రామాణిక ధరల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో అధిక రుసుములు వసూలు చేయరాదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించారు తనిఖీలో భాగంగా కేంద్రంలో తప్పక సూచిక బోర్డులు సేవల జాబితా సేవలకు సంబంధించిన రుసుముల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని మీసేవ ఆపరేటర్‌కు సూచించారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో వివిధ పోటీలు

**విజేతలకు బహుమతులు అందజేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి**



**మెదక్, నవంబర్ 20 (జనం సాక్షి):**
58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వివిధ పోటీల్లో మెదక్ పట్టణానికి చెందిన సరస్వతి కాన్వెంట్ హై స్కూల్ విధ్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందారు. రంగోలి పోటీలో పదవ తరగతి విద్యార్థిని కుమారి కె. రితికకు మొదటి బహుమానం, అలాగే తొమ్మిదవ తరగతి చదువుతున్న కుమారి కె. మానోగ్య కి వ్యాస రచన పోటీలో ప్రత్యేక బహుమానం రావడం ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ సుమిత్ర ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, డివో విజయలక్ష్మి, రిటైర్డ్ ఎం ఈ వో నాగభూషణం , జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

## పారదర్శకంగా స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం సిద్ధంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్, నవంబర్ 20 (జనం సాక్షి):**



పారదర్శకంగా స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలని రాహుల్ రాజ్ గూగుల్ మీట్ ద్వారా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో 492 గ్రామ పంచాయతీలకు, 4,220 వార్డులకు ఎన్నికల కమిషన్ ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చిన అధికారులందరూ సంసిద్ధంగా ఉండాలని మీ సందర్భంగా అధికారులు ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. గూగుల్ మీట్లో జెడ్పిసిఓ ఎల్లయ్య, పంచాయతీ అధికారి యాదయ్య, తాహాసిల్దారు ఎంపీడీవోలు ,ఎంపిఓలు, అధికారులు పాల్గొన్నారు.

# రహదారుల పరిష్కారానికి శ్రీకారం చుట్టారు

**ఆర్టిఏ నెంబర్ పోస్టల్ రాజేష్**
**ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య**



**నారాయణపేట నవంబర్ 20 (జనం సాక్షి):**
పట్టణం లోని పలు రహదారులకు సంబంధించిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి శ్రీకారం చుట్టిన ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్,పట్టణంలో ట్రాఫిక్ ఎస్ఐతో కలిసి పలు ట్రాఫిక్ సమస్యలపై ముఖ్యగా రహదారులను సందర్శించారు. ఎమ్మెల్యే పర్నిక రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఆర్టిఏ మెంబర్ పోశల్ రాజేష్ మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన కూడలిలో ముఖ్యంగా సరఫ్ బజార్, ఓల్డ్ బస్టాండ్, న్యూ బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, సింగారం చౌరస్తాలలో పలు ట్రాఫిక్, రోడ్డు భద్రతకు సంబంధించిన పలు సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. ప్రధానమైన దామ రగిద్ద రహదారి, హైదరాబాద్ రహదారులను పరిశీలించడం జరిగింది.అదేవిధంగా వ్యాపార సంఘాలు వారి వ్యాపారదుకాణాల దగ్గర ద్విచక్ర వాహనాల పార్కింగ్‌ను ఎక్కడపడితే అక్కడ సరికాదని వ్యాపారస్తులకు ఆర్టిఏ మేంబర్ పోషల్ రాజేష్ ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ కాంత్ సూచించడం జరిగింది, డ్రైవర్లకు నిబద్ధత ప్రకారం అతివేగం ప్రమాదకరమని హెచ్చరించడం జరిగింది .ఆటోల పార్కింగ్ గురించి, వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. పట్టణంలో మలుపుల దగ్గర చౌరస్తా కూడలిలో స్పీడ్ బ్రేకార్లు ,సైన్ బోర్డుల కొరత ఉందని గుర్తించారు. రహదారి పక్కన ఉన్న స్కూళ్లను వారు గుర్తించి అక్కడ స్కూల్ జోన్ బోర్డులను నిర్మించాలని నిర్ణ యించారు. నారాయణపేట మున్సి పాలిటి పరిధిలోగల చెట్లు కూడా వేపుగా పెరిగి రోడ్డుపైకి వంగి ఉండడం చాలా చోట్ల గుర్తించడం జరిగింది. రోడ్డు భద్రత మహోత్సవంలో వీటి సమస్యలను వెంటనే పరిష్కరించేలా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి దృష్టికి,కలెక్టర్ దృష్టికి,మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తాననిఅన్నారు. సమస్యలను త్వరి తగతిన పరిష్కరించేందుకు కృషిచేస్తామని వారు అన్నారు. ,హనుమంతు కాంగ్రెస్ నాయకులు మజీద్ సీతారాం రెడ్డి, జనార్ధన్ పాల్గొన్నారు.

# పల్లెలపై చలి పంజా





పిల్లల గదిలో ఉష్ణోగ్రత సమతుల్యంలో ఉండేలా చూసుకోవాలి. చలి ఎక్కువగా ఉందని బాగా వేడి చేసిన నీళ్లు, ఆహార పదార్థాలు ఇవ్వడం ప్రమాదకరం. బాడీ టెంపరేచర్‌కు సరిపోయే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. దుస్తుల విషయంలో పెద్దగా మందమైన స్వెట్టర్ల కంటే తేలికపాటి దుస్తులను లేయర్లుగా వేయడం మంచిది. ఇది పిల్లలకు కంఫర్ట్‌గా ఉండటమే కాకుండా, శరీర ఉష్ణోగ్రత సరిగ్గా ఉంచేందుకు సహాయపడుతుంది. తలకు టోపీ, చేతులకు గ్లౌజులు, పాదాలకు సాక్స్ వంటి రక్షణ దుస్తులు తప్పనిసరిగా వేయాలి. రాత్రి వేళ గదిలో చల్లగాలి రానివ్వకూడదు. చలికాలంలో పిల్లలు, వృద్ధులు, గర్భిణుల్లో శ్వాసకోశ, ఆస్తమా, జలుబు, వైరల్ ఫీవర్, వంటి వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయని పలువురు తెలిపారు. చలి ఎక్కువగా ఉన్నప్పుడు వృద్ధులు వీలైనంత బయటకు రాకపోవడమే మంచిదని చెప్పారు. దుప్పట్లు, చలికోట్లు వంటివి ధరించాలని, చిన్నపిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. వారు న్యుమోనియా వ్యాధి బారిన పడకుండా దానికి సంబంధించిన టీకాలు వేయించి, పరిశుభ్రత పాటించాలన్నారు. శ్వాసకు సంబంధించిన వ్యాయామం, యోగా, వాకింగ్ వంటి అభ్యసనాలు చేయాలని ఆమె సూచించారు.

**ఆరోగ్యం :** చలికాలంలో గర్భిణులు హిమోగ్లోబిన్ తక్కువ కాకుండా చూసుకోవాలని, కాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. సంబంధిత మాత్రలు వాడాలని, ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే సమీపంలోని వైద్యులను సంప్రదించాలని తెలిపారు. శ్వాసకోశ, ఆస్తమాతో పాటు చలిలో ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు వైద్యుల సలహా మేరకు మెడిసిన్స్ తీసుకోవాలని వెల్లడించారు.

**ఆహారం :** ఉదయం లేవగానే గోరువెచ్చని నీటిలో తేనె, నిమ్మరసం కలిపి తీసుకుంటే శరీరానికి చాలా మంచింది. రోగ నిరోధక శక్తి పెంచే, సి విటమిన్ ఉండే ఉసిరి, నిమ్మ, ప్రొటీన్ కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలి. వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలి. అప్పుడే వండిన, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలి. తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఆహారంలో ఉండే విధంగా చూసుకోవాలి.

**చంపేస్తున్న చలి...**
**గజ గజ వణుకుతున్న ప్రజలు**
**అనారోగ్యానికి గురి అవుతున్న వృద్దులు,పిల్లలు**

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 20(జనం సాక్షి):** దిన దినానికి ఉష్ణోగ్రతలు పడపోతుండడంతో ప్రజలు చలికి గజ గజ వణుకుతున్నారు.చలి తీవ్రతతో ప్రధానంగా వృద్దులు,చిన్న పిల్లలు అనారోగ్యాలకు గురి అవుతూ ఆస్పత్రుల పాలు అవుతున్నారు.గ్రామాల్లో వృద్దులు,ఇతర దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారి మరణాలు సంభవిస్తున్నాయి.తీవ్రమైన చలితో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.చలి తీవ్రత కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు జాగ్రత్తలు చూ యిస్తున్నారు.కాగా ఉదయం పూట పొగ మంచు కారణంగా వాహనదారులు అవస్థలు పడుతున్నారు.పొగ మంచుతో ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తోంది.



**వాహనాలు నెమ్మదిగా నడపండి**
**సురక్షితంగా గమ్యస్థానం చేరండి**
**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వరకు వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయద్దని, అత్యవసరమైనచో వాహనాలను నెమ్మదిగా, సురక్షితంగా నడిపి తమ గమ్యస్థానాలకు చేరాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో జిల్లా ప్రజలు రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువుగా వుంటుంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణా లను మానుకోగలరని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపు తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్పీ సూచించారు. వాహనాలను వేగంగా నడపొద్దని, వాహన దారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలని సూచించారు.

# లిసెన్ టు చిల్డ్రన్ కార్యక్రమంపర్యవేక్షించిన కలెక్టర్





**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 20(జనం సాక్షి ):** జిల్లాలో గురువారం అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా యూనిసెఫ్ సహకారం తో ప్రయోగాత్మకంగా లిలిసెన్ టు చిల్డ్రన్‌లి కార్యక్రమం అన్ని మండలాల, నగరపాలక సంస్థ,మున్సిపాలిటీ లలో 22 చోట్ల విజయవంతంగా నిర్వహించడం జరిగింది. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,ఆర్.వి. ఎం. మెట్టు గడ్డలలో "లిలిసెన్ టు చిల్డ్రన్"లి ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పర్యవేక్షించి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బాల బాలికలతో మాట్లాడుతూ బాల బాలికలు పాఠశాల,ఇంటిలో,పరిసరాల్లో,వ్యక్తిగత సమస్యలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఏ అంశం పైన నైనా తమ సమస్యలు,అభిప్రాయాలు,సూచనలు రాత పూర్వకంగా గాని,లేదా మాట్లాడి గాని ఎటువంటి సంకోచం,భయం లేకుండా చెప్పాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా తమ సమస్యలను ఎం.పి.డి.ఓ,తహశీల్దార్ కార్యాలయాల్లో గాని ఏర్పాటు చేసిన సజెషన్ బాక్స్ లలో కూడా తమ సమస్యలు,సూచనలు చెప్ప వచ్చని తెలిపార్ అన్ని మండల కేంద్రాల్లో ఈ కార్యక్రమం మండల విద్యా శాఖ అధికారులు, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేసినట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమయింది.విద్యార్థులు అందరూ ఉత్సాహంగా ఈ లిలిసెన్ టు చిల్డ్రన్‌లి కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలబాలికల నుండి వ్రాత రూపంలో, వినడం ద్వారా వారు వెల్లడించిన అభిప్రాయాలను, ఎదుర్కొంటున్న సమస్యలను క్రోడీకరించి జిల్లా కు పంపారు. వెల్లడించిన సమస్యల కు పరిష్కార మార్గాలు, బాలల హక్కుల రక్షణ, వేధింపుల నుండి రక్షణ,అన్ని విధాలుగా వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో మండల పర్యవేక్షక అధికారులు, ఎం.పి.డి. ఓ.లు,తహశీల్దార్‌లు పాల్గొన్నారు.

# ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

**- మక్తల్ సిఐ రామ్ లాల్**



**కృష్ణ, నవంబర్ 20 (జనం సాక్షి):** మండలం ఒక్క సి సి కెమెరా వంద మందితో సమానమని సి ఐ రాం లాల్ అన్నారు.కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలో గ్రామస్తులు తో ఆరో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కృష్ణ పోలీస్ స్టేషన్ లో కెమెరాల సిస్టం పోలీసు అధికారులు సిఐ రామనాల్ గ్రామస్తులతో గురువారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గుడేబల్లూర్ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడానికి గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయం అన్నారు స్వీయ రక్షణ కోసం మండలంలో మిగిలిన గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సిఐ రామ్ లాల్ ప్రజలకు పిలుపునిచ్చారు. సీసీ కెమెరాలు వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు గ్రామంలో ఎ చిన్న సంఘటనలు జరిగిన సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చున్నారు. ప్రతి ఒక్కరు సిసి కెమెరాలో క ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేరా రహిత సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. గ్రామంలో అనుమానంగా సంచరించిన వ్యక్తులు గ్రామంలో అసాంఘిక కార్యకలాపాల సమాచారం పోలీస్ వారికి అందించాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరస్తుల నేరం చేయడానికి వెనుకడుగు వేసే అవకాశం ఉందన్నారు. కెమెరాలు పోలీసులకు మూడవ నేత్రమని నేరాలు జరగకుండా ముందుగానే జాగ్రత్తగ పనిచేస్తాయని చెప్పారు.ప్రజలు యువకులు, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు నిబంధనలు పాటించాను అన్నారు.

# అయిజ సింగిల్ విండో అధ్యక్షుడికి ప్రశంసా పత్రాన్ని అందజేత





Certificate Of Appreciation

The
Telangana Cooperative Union
Extends its sincere Appreciation to

Sri / Smt. P.Madhusudhan Reddy, PACS Ieeja, Jogulamba Gadwal Dist

In recognition of your outstanding dedication, exceptional performance and valuable contributions towards the Cooperative Sector.

Your commitment and unwavering support in advancing the goals and values of the Cooperative movement have made a lasting impact and are truly appreciated.

With heartfelt gratitude for outstanding support and active participation in promoting the spirit of cooperation. Your selfless service and dedication have greatly enriched our Cooperative community and inspired others to work together for a better future.

Jt/Managing Director
Telangana Cooperative Union Ltd, Hyd.

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 20 (జనం సాక్షి)** అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని తక్కువ సమయంలో అన్ని ప్రమాణాలతో కూడిన అభివృద్ధిని సాధించిన సింగల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డిని గురువారం హైదరా బాదు గన్ ఫౌండ్రి లోని రాష్ట్ర సహకార యూని యన్ కార్యాలయంలో శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 5 సంవత్సరాల క్రితం 6 గురు సిబ్బందితో ఆర్థిక ఇబ్బందుల్లో 4 నెలలకు ఒకసారి జీతాలు తీసుకుంటూ ఉన్న సింగిల్ విండోను మా కార్యదర్శి మల్లేష్ సిబ్బంది ఉమ్మడి కృషి వల్ల అభివృద్ధి సాధ్యమైందన్నారు.ప్రస్తుతం 23 మంది సిబ్బందితో ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్, సూపర్ మార్కెట్ వ్యాపారాలు అలాగే స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు తక్కువ వడ్డీతో రైతులకు అందజేస్తూ ఈ ఐదు సంవత్స రాల్లో ఉద్యోగుల జీతభత్యాలు, రవాణా, హమాలి, ఆఫీస్ నిర్వహణ తదితర అన్ని ఖర్చులు పోగా మొత్తం 2కోట్ల 18 లక్షల రూపాయల నగదు లాభాల్ని ఆర్జించి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అభివృద్ధి చెందిన 15 సొసైటీల్లో ఒకటిగా అయిజ ప్రాథమి క వ్యవసాయ సహకార సంఘం నిలిచిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.తమ పాలక వర్గం పదవి బాధ్యతలు స్వీకరించే నాటికి ఒక్క కోటి 25 లక్షలు ఇన్ బ్యాలెన్స్ క్లియర్ చేశామన్నారు. అలాగే అప్పటికే రెండు కోట్ల 81 లక్షల రూపాయల నష్టాల్లో ఉన్న సొసైటీని ఆ నష్టాన్ని ప్రస్తుతం 25 లక్షల రూపాయలకు తగ్గించామని, ఇది తమ పాలకవర్గం, మొత్తం సిబ్బంది సమి ష్టి కృషి వల్లనే సాధ్యమైందని అందుకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్న అన్నారు.



# డిఎంహెచ్‌వో డాక్టర్ వసంతరావుకు ఘన సన్మానం

**సంగారెడ్డి, నవంబర్ 20( జనం సాక్షి)** రాష్ట్ర ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రాష్ట్ర అధ్యక్షులు మహేల ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డలో జిల్లా డి ఎం హెచ్ వో డాక్టర్ ఎం. వసంత రావు ను శాలువాలతో, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. సంగారెడ్డి డిఎంహెచ్‌వోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కే. శాంత, అసోసియేషన్ సభ్యులు జి. స్వరూప, వినోద, రూత్ మేరీ, ప్రమీల, రత్నకుమారి, డి.నాజి, లక్ష్మి, అరుణ, సుస్మిత, డీలాయమ్మ తదితరులు హాజరై జిల్లా వైద్యధికారిని సన్మానించినారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన మధు



**సంగారెడ్డి, నవంబర్ 20( జనం సాక్షి)** నవంబర్ 19 న మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన క్రికెట్ పోటీలలో ఉమ్మడి మెదక్ జిల్లాలోని క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ జట్టును ఎన్నుకోవడం జరిగింది. జట్టులో అండర్ 17 విభాగం సంగారెడ్డి పట్టణంలో స్థానిక శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి పి .మధు ప్రతిభ కనబడచడంతో ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టులో స్థానం సంపాదించాడు. డిసెంబర్ మాసంలో జడ్చర్ల లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఈ విద్యార్థి పాల్గొనడం జరుగుతుంది. ఈ ఈ సందర్భంగా సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల అధినేత ఈ.సలోమోన్ రెడ్డి ,పాఠశాల ప్రిన్సిపల్ , అకాడమిక్ డైరెక్టర్ ఈ.అరుణ రెడ్డి , సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి ,అడ్మినిస్ట్రేటివ్ హెడ్ఈ జయ బాల రెడ్డి, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ప్రదీప్ లక్కిశెట్టి, కోచ్ మధు, ఉపాధ్యాయులు మధుకు అభినందనలు తెలియజేసి మునుముందు విజయంసాధించాలని ఆశీర్వదించారు.

# పొగ మంచులో ప్రయాణం ప్రమాదకరం

**- నాగలిగిద్ద ఎస్సై రామకృష్ణ**



**నగలిగిద్ద నవంబర్ 20 (జనం సాక్షి)** పొగ మంచులో ప్రాణాలు వాయిదా వేసుకోవడం మంచిదని నాగల్గిద్ద ఎస్సై రామకృష్ణ సూచించారు. వాహనదారులు హై భీమ్ లైట్లను వాడకూడదని లోభీమ్ లైట్ల ను సెట్ చేసుకోవడం మంచిదని సూచించారు. హై బీమ్ హెడ్లైట్ లు ఉపయోగించడం వల్ల కాంతి రిఫ్లెక్ట్ అవుతూ ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. పొగమంచులో ఓవర్ టెక్ చేయవద్దని సూచించారు.

# జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు



**మానవపాడు, నవంబర్ 20 (జనం సాక్షి) :** అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాంగ్రెస్ నేత, ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి.. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అల్లంపూర్ మండల అధ్యక్షులు అడ్డాకుల రాము,బైరాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జె రాజు, పాండు, మెన్నిపాడు మద్దిలేటీ, అలంపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బీమాపోగు వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఆయన జన్మదినం పురస్కరించుకొని హైదరాబాదులో సంపత్‌ను కలిసి పూల బొకేలు అందజేసి శాలువాతో సత్కరించి అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపత్ కుమార్ తన రాజకీయ ప్రస్థానంలో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవి బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఒక మారుమూల గ్రామం లో జన్మించిన సంపత్ కుమార్ నేడు జాతీయ స్థాయి లో పేరు ప్రతిష్టలు పేరు గాంచి కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, మల్లికార్జున్ కార్గే ల మన్ననలతో రాష్టంలో పార్టీకి విధేయ నాయకుడిగా దళిత జాతి ఆశ కిరణమై జన హృదయ నేతగా తెచ్చుకున్నాడని కొనియాడారు. తుమ్మల మహేష్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పాల్వాయిలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

**మల్దకల్ నవంబర్ 20 (జనంసాక్షి) :** మండల పరిధిలోని పాల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారము విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ విజయ్ కాంత్ 100 మంది విద్యార్థులకు హెల్త్ చెకప్ ను చేశారు.ఆర్ బి ఎస్ కే స్కీమ్ కింద ప్రతి పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ పరశురాము,ఇంచార్జ్ హెడ్మాస్టర్ జలజ తదితరులు పాల్గొన్నారు.

## సిలిండర్ పేలి గాయాలైన వారికి "క్యామ మల్లేష్" పరామర్శ

**- రూ.25 వేల ఆర్థిక సహాయం అందించి భరోసా**



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 20 :** భువనగిరి పార్లమెంట్, జనగామ నియోజకవర్గం, చేర్యాల మండలం, అకునూరు గ్రామానికి చెందిన శెట్టె అయ్యల్లం, భాస్కర్, కావ్య, ప్రణవి, కృతిక, హర్షిని లు గ్యాస్ సిలిండర్ పేలి గాయాలతో సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ పరామర్శించి కుటుంబం ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలా అడ్డుకుంటామని భరోసా నిచ్చారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 25,000 ఆర్థిక సాయం అందజేశారు.

## మరొక్క సారి మానవత్వం చాటుకున్న కర్రోళ్ళ స్వప్న భాస్కర్



**రేవల్లి, నవంబర్ 20 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ మండల కేంద్రానికి చెందిన ప్రజా సేవకుడు, సామాజిక కార్యకర్త కర్రోళ్ల స్వప్న భాస్కర్ తన సేవ తత్వాన్ని మరోసారి చాటుకున్నారు. గోపాల్ పేట్ మండల కేంద్రంలో గల అమ్మ చెరువు దగ్గర కళ్యాణ కట్ట (గుండ్లు చేయించుకునే స్థావరం) దగ్గర తన సొంత నిధులతో రేకుల షెడ్డు నిర్మాణానికి ప్రారంభం చేశారు. గతంలో కూడా గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు తన సొంత ఖర్చులతో చేయిస్తున్నారు. ఇలా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గ్రామ ప్రజలు కర్రోల స్వప్న భాస్కర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో కర్రోళ్ళ కురుమయ్య, యాపచెట్టు శివ, దేవన్నా, కొంకి వెంకటేష్, ఓంకారం, మదారు జానకి రాముడు, సామేలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు

**- రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ**

**మానవపాడు, నవంబర్ 20 (జనం సాక్షి)**

ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే,డాక్టర్ ఎస్ఎ సంపత్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం మానవపాడు మండల కేంద్రంలోని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పండ్లను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్, యువ నాయకులు పరమేష్ నాయుడు, పురుషోత్తం, కొర్విపాడు మధు, బోరవెల్లి మద్దిలేటి, ఆటో మాలిక్ భాష ,జే ప్రభాకర్, నాగరాజు,రాజేష్, రవి, శ్రీను, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు త్వరగా నిర్మిస్తే బిల్లులు వేగంగా మంజూరు

**- ఉరుకొండ ఎంపీడీవో కృష్ణయ్య**



**ఊరుకొండ నవంబర్ 20, ( జనం సాక్షి )** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకుంటే బిల్లులు వేగవంతంగా మంజూరు అవుతాయని ఊరుకొండ ఎంపీడీవో కృష్ణయ్య లబ్ధిదారులకు తెలియజేశారు. ఇండ్ల ప్రగతి పరిశీలన నిమిత్తం మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామాన్ని సందర్శించడం జరిగింది. మంజూరు అయిన ప్రతి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పరిశీలించగా, గ్రామానికి మంజూరు అయిన మొత్తం 17 ఇండ్లకు గాను వివిధ దశలో పూర్తి అయిన ఇండ్లకు మొత్తం రూ. 8.00 లక్షలు విడుదల కాబడినవనీ వివిధ దశల్లో ప్రగతిలో ఉన్న లబ్ధిదారులు త్వరగా పనులు పూర్తి చేసుకొనుటకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి బాలస్వామి,గ్రామస్థాయి సిబ్బంది కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలలో మెరిసిన ఆకునూరు విద్యార్థులు



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 20 :** కరీంనగర్ జిల్లాలో జెడ్పిహెచ్ఎస్ వెలిశాలలో ఈనెల 15,16,17 తేదీన మూడు రోజులు ఎస్జిఎఫ రాష్ట్రస్థాయి యోగా పోటీలలో జెడ్పిహెచ్ఎస్ ఆకునూరు బాలికలు ఆర్టిస్ట్ యోగ సింగిల్ అండర్ 17 గర్ల్స్ విభాగంలో యన్ సాత్విక, ఆర్టిస్ట్ యోగా ఫేర్ అండర్ 17 గర్ల్స్ విభాగంలో, రిథమిక యోగ పెర్ అండర్ 17 గర్ల్స్ విభాగంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయిలో అండర్ 17 గర్ల్స్ విభాగంలో యన్ సాత్విక, పి.అవంతిక పాలుగొని ఛాంపియన్షిప్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా విజేతలను, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ఎం కవితను ప్రధానోపాధ్యాయులు వీరస్వామి, పాఠశాల చైర్మన్ సైదా బేగం, ఉపాధ్యాయుల బృందం, గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజల భద్రతే ప్రాధాన్యం : డీఎస్పీ

**రాజాపూర్, నవంబర్ 20 ,(జనంసాక్షి) :** డీఎస్పీ వెంకటేశ్వర్లు జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, రాజాపూర్ ఎస్సై శివానందం గౌడ్, బాలానగర్ ఎస్సై లేనిన్ గౌడ్, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి బాలానగర్ బార్డర్ నుండి జడ్చర్ల టౌన్ వరకు రోడ్ సేఫ్టీ ప్రత్యేక పరిశీలన నిర్వహించారు. పరిశీలనలో భాగంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను సందర్శించి, ప్రమాదాలకు దారితీస్తున్న కారణాలను గుర్తించారు. గుర్తించిన ప్రాంతాల్లో రోడ్డు భద్రత కోసం అవసరమైన ఏర్పాట్లపై పోలీస్ శాఖ, నేషనల్ హైవే అథారిటీ సంయుక్తంగా సమావేశమై చర్యలు



అంశాలను ఖరారు చేశారు.



## గ్రంథాలయాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు**

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 20 (జనం సాక్షి)** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలుగా పేరు పొందాయని,పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల చివరి రోజు గురువారం గద్వాలలోని కేంద్ర గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులకు అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. విద్యార్థులు,అన్ని వర్గాల ప్రజలు కూడా గ్రంథాలయాలకు తరచూ వస్తూ తమకు అవసరమైన పుస్తకాలను చదివి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం నవంబర్ 14 నుండి 20 వరకు జరిగినటువంటి వివిధ పోటీల్లో గెలుపొందిన ఆయా పాఠశాలల, కళాశాలల విద్యార్థిని,విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన,క్విజ్,రంగోలి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధికారి రామాంజనేయులు,గోవర్ధన్, శ్రీధర్, వెంకటేష్,పాఠకులు,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతకు, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత

- 10వ తరగతి ఫలితాల్లో విద్యార్థులు100శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి - ఎస్సీఆర్టీ డిప్యూటీ డైరెక్టర్ రేవతి రెడ్డి



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, నవంబర్ 20(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు భద్రతను కల్పిస్తూనే అన్ని పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని,ఎక్కడా చెత్తా చెదారం కనిపించొద్దని పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర విద్యా పరిశోధనా సంస్థ అదనపు సంచాలకులు, జిల్లా పరిశీలకురాలు రేవతి రెడ్డి అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ పాఠశాల, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులతో పాఠశాలల పరిశుభ్రత కార్యక్రమం స్పెషల్ క్యాంపెయిన్ 5.0పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి రేవతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు భద్రతను కల్పించాలని ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చెత్త సేకరణ చేయాలని, శు భ్రత తప్పని సరిగా పాటించాలని చెప్పారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల గదులను తొలగించాలన్నారు. వంట గదులు శుభ్రంగా ఉంచాలని, వీటన్నింటిపై ఎంఈవోలు రిపోర్టు తయారు చేసి ఇవ్వలన్నారు.ఈ విషయంలో అలసత్వం వహించొద్దన్నారు.గత రెండు రోజులుగా జిల్లాలో పలు పాఠశాలలో పర్యటించి గుర్తించిన సమస్యలను పరిష్కరించి నివేదికలు అందజేయాలని మండల విద్యాధి కారులను ఆమె ఆదేశించారు. పాఠశాలలో ఎక్కడ విద్యార్థులకు అసౌకర్యాలు లేకుండా పచ్చదనం పరిశుభ్రత వాతావరణం కల్పించేలా ఏర్పాటుకు చేయాలని ఆమె సూచించారు. డీఈవో రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్‌కు దీటుగాతీర్చిదిద్దాలన్నారు.ప్రతి పాఠశాలల్లో పరిశుభ్రత వాతావరణం పచ్చదనంతో ఉండేలా ప్రధానోపాధ్యాయులు విధిగా కృషి చేయాలని, విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. అంతకుముందు ఆమె డీఈఓ రమేష్ కుమార్‌తో కలిసి తాడూర్, నాగర్ కర్నూల్, బిజినపల్లి మండలాల్లోని ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసి పాఠశాలల్లో అమలు చేస్తున్న పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించారు. ఉపాధ్యాయుల విద్యార్థులకు సలహాలను అందజేశారు.మధ్యాహ్నం భోజనం నాణ్యతలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో షర్ఫుద్దీన్,, సీఎంవో బరుపటి వెంకటయ్య, ప్లానింగ్ కోఆర్డినేటర్ నూరుద్దీన్, కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి, టెక్స్ట్ బుక్ మేనేజర్ నరసింహులు పాల్గొన్నారు.


# బాలల హక్కులను కాపాడాలి





స్వాగతించబడాలి అని ఏ బాలికను గర్భంలోనే చంపకూడదు అని అక్రమ దత్తతకు ఇవ్వకూడదు అని పుట్టిన ప్రతి బిడ్డను నమోదు చేసి వారికి ఓ అందమైన పేరు గుర్తింపు ఇవ్వాలి అని తెలిపారు. పిల్లలందరికీ సరైన విద్య పోషకాహారం ఆరోగ్య సేవలు లంబించాలి అని శారీరక, మానసిక, బావోద్వేగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశాలు కల్పించాలి అని తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు ఆట పాటలతో, నృత్యాలతో అలరింపచేశారు. మరియు బాలల హక్కులకు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు హసీనా పాఠశాల ఉపాధ్యాయులు, సిడబ్ల్యుసి మెంబర్ ఉప్పలయ్య, మెదక్ సిడిపిఓ వెంకటరమణమ్మ, డి ఎల్ ఎస్ ఏ ప్యానల్ అడ్వకెట్ నాగరాజు, షీ టీం ప్రమీల భరోసా ఎస్సై సుచిత, డా. హరిప్రసాద్, పారామెడికల్ శంకర్ సీనియర్ సిటిజెన్ పవన్, జిల్లా బాలల సంరక్షణ అధికారి నాగరాజు, బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది ఆంజనేయులు, శ్రీనివాస్, బాలలనర్సింలు శంకర్, భరత్, సరితా, చైల్డ్ హెల్తైన్ సిబ్బంది గంగాధర్, అశోక్, రాజేశ్వరి, సరితా మంజుల, ప్లాన్ ఇండియా కో ఆర్డినేటర్ రాహుల్, వెంకటేశ్వర్లు, సుజాత, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

## యాసిడ్ ట్యాంకర్‌ను ఢీ కొట్టిన ప్రైవేట్ బస్సు




హైదరాబాదుకు 26 మంది ప్రయాణికులతో వెళుతుండగా జడ్చర్ల మండలం మాచారం ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ముందు వెళుతున్న హైడ్రో క్లోరిక్ యాసిడ్ ట్యాంకర్‌ను బస్సు వెనుక నుంచి ఢీకొట్టడం తో ట్యాంకర్ నుంచి కెమికల్ లీకై రోడ్డు మీద పడడంతో పగలు కమ్ముకు న్నాయి. వెంటనే బస్సు డ్రైవర్ ప్రయాణికుల ను అప్రమత్తం చేసి ఎగ్జిట్ డోర్ల ద్వారా వారిని కిందికి దిం పారు. విషయం తెలిసిన పోలీసు సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని పొగలను అదుపు చేశారు. బస్సు ప్రయాణి కులను మరో వాహనం ద్వా రా హైదరాబాద్ కు తరలిం చారు. ఈ ఘట నపై లారీ డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వ్యవస్థీకృత నేరాలపై దృష్టి సారించాలి

పోలీసుల గౌరవం మరింత ఇనుమడించేలా పని చేయాలని ఆయన సూచించారు.ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసి టీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అన్ని జిల్లాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచిం చారు. పోక్సో కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం, అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీసుశాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అమలుపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులకు డిజిపి ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ,వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర రావు, జిల్లా పోలీస్ కార్యాలయం ఏవో, సునందన, వనపర్తి సీఐ,కృష్ణయ్య, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్, సిఐ, నరేష్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, డిసిఆర్బి ఎస్సై , తిరుపతి రెడ్డి, పోలీస్ పిఆర్ఓ రాజ గౌడు, డీసీఆర్బీ కానిస్టేబుల్ ఈశ్వర్, ఐటీ కోరు సిబ్బంది పాల్గొన్నారు.





# విద్యార్థులకు, వికలాంగులకు బాసటగా నిలుస్తున్న కూచుకుళ్ళ ఫౌండేషన్

**నాగర్ కర్నూల్, నవంబర్ 20(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ గురువారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నాగర్ కర్నూల్ నందు కూచుకుళ్ళ ఫౌండేషన్ తరపు నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలకు సుమారుగా 100 గ్రీన్ బోర్డ్స్, వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి డాక్టర్. కూచుకుళ్ళ సరిత ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని భవిష్యత్తులో కూడా ఇంకా ఎన్నో సామాజిక కార్యక్రమాలు మా ఫౌండేషన్ తరపున చేస్తామని చెప్పడం జరిగింది. వారితో పాటు ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## గురుపీఠంలో విశిష్ట పూజలు



**శివ్వంపేట నవంబర్ 20 జనంసాక్షి :** కార్తీక మాస బహుళ అమావాస్య గురువార పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారులో గురుపీఠంలో కొలువైన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం అలాగే శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ఉమ్మడి జిల్లా లోని వివిధ ప్రాంతాలతో పాటు జంట నగరాల నుంచి తరలివచ్చిన భక్తులు గురుపీఠంలో కొలువైన మూల మూర్తులను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు విశిష్ట పూజల తరువాత శ్రీ దత్తాత్రేయ మహా స్వామికి అభిషేకం, అష్టోత్తర అర్చన అనంతరం భక్తులు వారి మొక్కు లు చెల్లించుకున్నారు. అదేవిధంగా శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో ఉదయం 6: 30 కు కాకడ హారతి తదనంతరం అభిషేకం, అష్టోత్తర అర్చనతో భక్తులు దేవత మూర్తుల ఆశీస్సులు పొందారు. మధ్యాహ్న హారతిలో భక్తులు అశేషంగా పాల్గొని ఆశీస్సులు పొందారు. శ్రీ గురుఫిఠం చారిటబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. గురుఫిఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు స్వామి వారి సేవలో పాలొన్ని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమం లో శ్రీ గురుఫిఠం ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగౌని శ్రీనివాస్ గౌడ్, రాజం భిక్షపతి యాదవ్, బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, ప్రముఖ సంఘ సేవకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండారి గంగాధర్, భాస్కర్, సిబ్బంది కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్ లతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల కేంద్రలో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ ఆటో బులోరా బండ్లల స్టిక్కర్ విడుదల చేసిన ఎస్సై కే. రాణి

**వీపనగండ్ల, నవంబర్ 21( జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ బండ్ల స్టిక్కర్ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై పాల్గొని ఆటో యూనియన్ నాయకులతో కలిసి స్టిక్కర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కే. రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ లైసెన్స్ బండ్ల ఫిట్నెస్ ఇన్సూరెన్స్ ఉండాలని అలాగే అతివేగం పోకూడదని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నీఅమ్మ నీబంధనాలు క్రమం తప్పకుండా పాటించాలని అవగాహన కల్పిం చిన ఎస్సై కే.రాణి. ఆటో యూనియన్ అధ్య క్షుడు జీపు కురుమయ్య, గౌరవ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల వీరస్వామి, కార్యదర్శి వీరబాబు, కోశాధికారి రాంబాబు గౌడ్, శేఖర్ సాయిబాబు, రవి, సాయి, బాలకృష్ణ, మహేష్, జీప్ రాజు,శివ, ఆకుపోగల రాజు, దేవ శంకర్, రామస్వామి, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.





## ఫొటో వీడియో గ్రాఫర్ల సంఘ అధ్యక్షులుగా తాటికొండ బాలరాజు

**తూప్రాన్ నవంబర్ 20( జనం సాక్షి):**
మేడ్చల్ ఫోటో వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. సంఘం సభ్యుల సమక్షంలో నూతన అధ్యక్షులుగా తాటికొండ బాలరాజ్, ఉపాధ్యక్షులుగా మంచి నంద కిషోర్ లతో పాటు కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటో వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## వరద ఎఫెక్ట్ .. తగ్గిన ఆదాయం

**-101 రోజులు .. రూ. 29.92 లక్షలు**



**పాపన్నపేట, నవంబర్ 20 (జనంసాక్షి):**
సింగూరు జలాశయం నుండి వచ్చిన భారీ వరద నీటితో వనదుర్గా ప్రాజెక్ట్ నిండి నిజాంసాగర్ ప్రాజెక్ట్ వైపు గంగమ్మ పరవళ్లు తొక్కింది. ఏడుపాయల ఆలయ గర్భగుడి సుమారు 70 రోజులకు పైగా మూసివేశారు. దీంతో భక్తులకై రాజగోపురంలో ఉత్సవ విగ్రహం ఏర్పాటు చేసి అమ్మవారి దర్శనం కల్పించారు. ఏకాదటి వర్షాలతో ఈ ప్రాంతానికి భక్తుల రాక గణనీయంగా తగ్గి దేవస్థాన ఆదాయం పై ప్రభావం చూపింది. గురువారం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయ సమీపం లోని గోకుల్ ఫంక్షన్ హాల్ లో ఈవో చంద్రశేఖర్,దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ (పర్యవేక్షణ అధికారిణి) సులోచన ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది,శ్రీ వెంకట అన్నమాచార్య సేవా సమితి సభ్యులు హుండీ లెక్కింపు చేపట్టారు. కాగా గడిచిన 101 రోజులకు గాను హుండీ ఆదాయం రూ. 29.92.712 సమకూరింది.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించిన జిల్లా జడ్జి వి రజని

**వీపనగండ్ల, నవంబర్ 21( జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా సీనియర్ జడ్జి వి రజని ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో పరస్పర సంభాషణ నిర్వహించారు. విద్యార్థులు తెలుసుకోవలసిన ప్రాథమిక చట్టాలు, హక్కులు, బాధితులు, న్యాయ అవగాహన పై ఆమె విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి శివ గౌడ్ అధ్యక్షత వహించారు .ఈ సందర్భంగా జిల్లా జడ్జి వి రజని మాట్లాడుతూ న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా న్యాయ సహాయ అందిస్తామన్నారు. తల్లిదండ్రుల బాగోగులు, బాల కార్మిక చట్టాలు, బాల్య వివాహాలు, తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. దివ్యాంగులు ,వృద్ధులు, మహిళలు, విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో సీనియర్ లెక్చరర్ లక్ష్మీనారాయణ స్టూడెంట్స్ కౌన్సిలర్ కల్పన, జూనియర్ కళాశాల జూనియర్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాలసదనంలో ఘనంగా ప్రపంచ బాలల దినోత్సవం

**సోషల్ మీడియాకు దూరంగా ఉండండి**
**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**
**బాలల హక్కుల పరిరక్షణకు న్యాయ సేవాధికార సంస్థ కట్టుబడి ఉంది**
**లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సౌజన్య**



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 20( జనం సాక్షి)**
సంగారెడ్డి బాలసదనంలో ప్రపంచ బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సౌజన్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... బాలసదనం విద్యార్థులు అనాధలమని అధైర్యపడకుండా, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి, నారాయణఖేడ్ పట్టణాల్లో బాలసదనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం మీకు అండగా ఉంటుంది. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించండి" అని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అతిథులను ఆకట్టుకున్నాయి. సీడబ్ల్యూసీ కమిటీ సభ్యులు డా. చక్రపాణి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**సంగారెడ్డి, నవంబర్ 20( జనం సాక్షి)**
జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి లో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంజయ్య, కార్యదర్శి సి.వసుంధర అధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులు బి.సి.సంక్షేమ శాఖ అధికారి బి.జగదీశ్, రిటైర్డ్ మండల విద్యాధికారి అంజయ్య, బి.వి.యం. పాఠశాల కరేస్పాండెంట్ లింగా గౌడ్, బాలుర పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణ, రాజకుమార్, బహుమతులు అందజేశారు. పోటీలలో సాహితీ పాఠశాల,కరుణ పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాల,బాలుర ఉన్నత పాఠశాల,గాంధీ శతాబ్ది ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. గ్రంథాలయానికి



ఉపాధ్యాయుడు మహ్మద్ షరీఫ్ గ్రంథాలయానికి "పద్య మంజూష, గురుదేవోభవ,నీరాజనం,మన షరీఫ్, వంటి తన స్వీయ రచన పుస్తకాలను బహూకరించడం జరిగింది. అంతకుముందు గాంధీ శతాబ్ది ఉన్నత పాఠశాల విద్యార్థినులు దేశభక్తి పాటతో నృత్య ప్రదర్శన చేశారు. పాఠశాల,కళాశాల విద్యార్థులకు ప్రశంశ పత్రముతో సహా బహుమతి ప్రధానం చేశారు. చివరిగా జనగణమన గీతాలాపనతో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు ముగింపు చేయడం జరిగింది.

## రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆన్లైన్ క్రైమ్ రివ్యూ మీటింగ్

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 20 (జనం సాక్షి)**
2025 సంవత్సరం జనవరి నుండి సెప్టెంబర్ వరకు క్రైమ్ రివ్యూ మీటింగ్ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆన్‌లైన్ ద్వారా నిర్వహించారు. ఈ సమా వేశంలో రాష్ట్రవ్యాప్తంగా నేర పరిస్థితు లు, కసుల విచారణ పురోగతి,శాంతి భద్రతా చర్యలు, మహిళా–శిశు భద్రత, సైబర్ నేరాల నియంత్రణ వంటి ముఖ్య అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు.ఈ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు హాజరై జిల్లా నేర గణాంకాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తుల పురోగతి, నేర నియంత్రణ కోసం చేపడు తున్న చర్యల వివరాలను సమర్పించారు. రాష్ట్ర డీజీపీ జిల్లాల వారీగా పనితీరును పరిశీలించి, దర్యా ప్తుల నాణ్యతను మరింత మెరుగుపరచాల ని, ప్రజలకు వేగవం తమైన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రతే ప్రాధాన్యంగా ఎన్ హెచ్ 44 ను అనుకోని ఉన్న గ్రామలలో విలేజ్



రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటుతో పాటు గ్రామాల ప్రజలకు అవగా హన కార్య క్రమాలు కూడా చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ ఆన్లైన్ క్రైమ్ రివ్యూ మీటింగులో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తో పాటు అదనపు ఎస్పీ కె.శంకర్, గద్వాల డి.ఎస్పీ మొగిల య్య, పి.సి.ఆర్. ఇన్స్పెక్టర్, గద్వాల, అలం పూర్, శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు.



## మరియంపూర్ వీరభద్రుడికి రుద్రాభిషేకం

**హాజరైన మఠాధి, పీఠాధిపతులు**
**ఘనంగా అమావాస్య పర్వదినం**



**న్యాల్ కల్, నవంబర్ 20, (జనం సాక్షి) :**
తెలంగాణ – కర్ణాటక సరిహద్దు, న్యాల్ కల్ మండలం, మరియంపూర్ గ్రామ శివారులోని సుప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ వీరభద్రుడికి మఠాధి, పీఠాధిపతులు, భక్తులు ఘనంగా రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. గత దశాబ్ద కాలంగా కార్తీక పౌర్ణమి అనంతరం వచ్చే అమావాస్యను భక్తులు వీరభద్రుడికి ప్రత్యేకం గా రుద్రాభిషేకం, జలాభిషేకం, పుష్పాభిషేకం, తదితర కార్యక్రమాలు చేపడతారు. గురువారం అమావాస్య పర్వదినం శుభసందర్భంగా.. స్థానిక పంచవటి క్షేత్రం పీఠాధిపతి శ్రీకాశీనాథ్ బాబా, బీదర్ కు చెందిన శ్రీగణేష్ బాబా, ఓంకార్ స్వామి, బోరంచ మల్లయ్య స్వామి, తదితర మఠాధి, పీఠాధిపతులు హాజరై వీరభద్రుడికి ప్రత్యేకంగా రుద్రాభిషేకాన్ని చేపట్టారు. బీదర్ కు చెందిన ప్రముఖ సంగీత కళాకారుడు పుండ్లిక్ గుమ్మ చేపట్టిన సంగీత కచేరి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. బీదర్ కు చెందిన భక్తుడు శివలింగప్ప భక్తులకు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాలు, బీదర్ కు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ వీరభద్రుని దర్శించుకున్నారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తజనంతో క్షేత్రం భక్తజనంతో శోభిల్లింది. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బసవరాజ్ పాటిల్, భక్తులు కుశల్ రావు పాటిల్, మల్లప్ప, కంటేప్ప, వీరిశెట్టి, రవిపాటిల్, లోకేష్ పాటిల్, శివలింగప్ప, రవి, తదితరులు పాల్గొన్నారు.

